

కార్మికులకు సూచనలు చేస్తున్న చంద్రశేఖర్, గణేష్

కార్మికులకు సర్టిఫికెట్ల ప్రదానం

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ఆరు రోజుల పాటు ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ పెయింట్స్ అకాడమి ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. పెయింటింగ్ కోర్సు పూర్తిచేసుకున్న కార్మికులకు సోమవారం ఏషియన్ అకాడమి తరఫున చంద్రశేఖర్, గణేష్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఎన్నికోట్లు వెచ్చించి ఇల్లు కట్టుకున్నా, కొనుగోలు చేసినా ఆ ఇంటి పెయింటింగ్స్‌ను బట్టి ఎంత అందంగా ఆకర్షణీయంగా ఉందో పసిగట్టవచ్చు. అంత ముఖ్యమైన పనిచేస్తున్న కార్మికులు ఎలా పడితే అలా కాకుండా క్రమ పద్ధతిలో పెయింటింగ్ వేయడంతో మీకు మరిన్ని ఆర్డర్లు రావడంతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు సాంబశివరావు, శ్రీకాంత్, యోగానందం, సలీం తదితరులు ఏషియన్ పెయింట్స్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఆరంజ్ జ్యూస్‌ను పంపిణీ చేస్తున్న తుమ్మల మోహన్ కుమార్

చలివేంద్రం ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లో హోప్ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డా. బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. రెండు సంవత్సరాలుగా ఎండలను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు తుమ్మల మోహన్ కుమార్ తెలిపారు. తొలిరోజు మజ్జిగ, ఆరంజ్ జ్యూస్‌ను పంపిణీ చేశారు. వేసవి ముగిసే వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చల్లని నీరు అందుబాటులో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో వలవల నాయుడు, తోలేటి బాలాజీ, మెండ వెంకట్, వాసు, శివ చౌదరి, వర్ధినేని వెంకట్, నాగు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ ఘటనపై సమగ్ర దర్యాప్తు : డీసీపీ

హైదరబాద్ సిటీ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): బాలానగర్‌లో ఆదివారం జరిగిన ఘటనలో మోటార్ సైకిలిస్టు మృతిచెందడం చాలా బాధాకరమని, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారని బాలానగర్ డీసీపీ టి.సురేష్ కుమార్ తెలిపారు. ఈ విషయమై ట్రాఫిక్ పోలీసు కానిస్టేబుల్‌పై వచ్చిన ఆరోపణలు వాస్తవానికి దూరంగా ఉన్నాయన్నారు. వాహనాలపై ఉన్న చలానాల వసూలు కోసం చేపట్టిన తనిఖీల సమయంలో మోటార్ సైకిలిస్టు జోషబాబును కానిస్టేబుల్ ఎ.గోపాల్ ఆపేందుకు ప్రయత్నించారన్నారు. ఈ సమయంలోనే అక్కడి నుంచి వెళ్లిపోయే క్రమంలో మరో మోటార్ సైకిల్ ఢీకొనడంతో కిందపడిపోగా వేగంగా దూసుకొచ్చిన ఆర్టీసీ ఢీకొట్టిందన్నారు. దీంతో అతను మృతిచెందాడని పేర్కొన్నారు. దీనిపై సోషల్ మీడియా, కొన్ని ప్రసార మాధ్యమాల్లో కానిస్టేబుల్ మద్యం తాగి ఉన్నట్లు వార్తలు వచ్చాయన్నారు. ఇది నిజం కాదన్నారు. కానిస్టేబుల్ మద్యం తాగారా లేదా అన్న విషయాన్ని తెలుసుకునేందుకు ఆస్పత్రికి తరలించామని, రక్త పరీక్షలతో పాటు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేశామన్నారు. రిపోర్టులో మద్యం తాగలేదని వచ్చిందని తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజీ ఆధారంగా బాలానగర్ పోలీసులు సమగ్రమైన విచారణ చేస్తున్నారన్నారు. ఈ సంఘటనపై సెక్షన్ 106(1) బీఎన్ఎస్ఎస్ కింద క్రైం నంబర్ 191/2025 కేసు నమోదైందని డీసీపీ తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 45, కాకరకాయ 35, బీరకాయ 40, క్యాబేజీ 10, బీన్స్ 60, క్యారెట్ 20, గోబి పువ్వు 18, దొండకాయ 23, చిక్కుడు కాయ 60, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 18, క్యాప్సికం 40, ఆలుగడ్డ 25, కీర 15, దోసకాయ 20, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 19, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 60-70, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 40, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం9.30 గంటలవరకు అందుబాటులో ఉంటాయి.



బాలానగర్ ఫిరోజ్‌గూడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, తదితరులు



అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, కాంగ్రెస్ నాయకులు



వై జంక్షన్ వద్ద నివాళులర్పిస్తున్న మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శేరిసతీష్‌రెడ్డి తదితరులు

వాడవాడలా అంబేడ్కర్ జయంతి



అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు, బీజేపీ నాయకులు

కూకట్‌పల్లి జోన్‌బృందం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతిని కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్‌లలో ఘనంగా జరిగాయి. పలుచోట్ల అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కూకట్‌పల్లి దయార్‌గూడాలో అంబేడ్కర్ విగ్రహనికి పూలమాల వేసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు నివాళులర్పించారు. డివిజన్లలో కార్పొరేటర్లు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు.



వై జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గొట్టిముక్కల పద్మారావు, తదితరులు



అంబేడ్కర్ విగ్రహానికి పూలల మాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్



అల్లాపూర్ వార్డు కార్యాలయంలో జరిగిన అంబేడ్కర్ జయంతిలో కార్పొరేటర్ సబీహ బేగం, తదితరులు



ఫతేనగర్‌లో భగత్‌సింగ్ పార్కులో నివాళులర్పిస్తున్న టీపీసీసీ ప్రొటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారీతో కాంగ్రెస్ నాయకులు



మూసాపేటలోని గూడ్స్‌షెడ్‌రోడ్డులో అంబేడ్కర్ జయంతిలో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



మూసాపేటలో నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్



కూకట్‌పల్లి దయార్‌గూడలో నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లిరాజేశ్వర్‌రావు, తదితరులు



కేపీహెచ్‌బీ వార్డు కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎస్ఆర్‌పీ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ మహంకాళి సూరి, ఈఎఫ్ఏ మహేందర్‌రెడ్డి, పారిశుధ్య కార్మికులు



వై జంక్షన్ వద్ద జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గ కార్పొరేటర్లు



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ బీసీ మోర్చా అధ్యక్షుడు పలిగొల్ల శ్రీనివాస్



మోతీనగర్ కూడలిలో జరిగిన అంబేడ్కర్ జయంతిలో జనసేన నేత దుట్ట రవీంద్రనాథ్ ఠాగూర్

అగ్నిప్రమాదాలపై అవగాహన అవసరం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అపార్ట్‌మెంట్‌లు, ఆస్పత్రులు, విద్యా సంస్థలతో పాటు భవనాల్లో ఫైర్‌సేఫ్టీ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతిఏటా నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను అగ్నిమాపకదళ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు వారం రోజుల పాటు అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రమాదాలు జరగకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ జగన్మోహన్, లచ్చిరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అగ్నిమాపక వారోత్సవాల కరపత్రం ఆవిష్కరిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అగ్నిమాపకదళ అధికారులు

అప్రమత్తంగా ఉండాలి

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ ప్రొ.టి. కిషన్‌కుమార్ రెడ్డి సోమవారం పోస్టర్‌ను ఆయన చాంబర్‌లో ఆవిష్కరించారు. అగ్ని ప్రమాదాల నివారణ కోసం ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ, ఆస్తి నష్ట నివారణకు అగ్నిమాపక సిబ్బందితో పాటు ప్రజలు భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైతా ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్‌వో తోట జగన్మోహన్, ఎల్ఎఫ్ లచ్చిరెడ్డి, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి, ఎస్ఎఫ్‌వో తోట జగన్మోహన్.

అగ్నిప్రమాదాల నివారణకు అవగాహనే రక్ష!

వేసవిలో ఈ తరహా యాక్సిడెంట్లపై జాగ్రత్తలు తప్పనిసరి

- మండే స్వభావం ఉన్న వస్తువులపై శ్రద్ధ ముఖ్యం
- ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ
- ఈనెల 20 వరకు ప్రమాద నివారణ వారోత్సవాలు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అగ్గి రాజుకుంటే బుగ్గి అవుతున్న పరిస్థితి ఇప్పుడుంది. అసలే ఎండాకాలం అగ్ని ప్రమాదాలకు అవకాశం ఎక్కువ. గృహ, బహుళంతస్తులు, కంపెనీలు, దుకాణాల యాజమాన్యాలు మేల్కొంటే ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు. వీటిల్లో గ్యాస్ లీక్, షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఒకవేళ ప్రమాదం సంభవించి మంటలు ఎగిసి పడుతుంటే కనీసం ఆర్పేందుకైనా అవగాహన ఎంతో అవసరమని నిపుణులు చెబుతున్నారు. ప్రమాదాల నివారణ పరికరాల పనితీరును సైతం పరిశీలించుకుని వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది. వేసవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులు సూచిస్తున్నారు.


అగ్గిపెట్టెలు, కిరోసిన్, పెపర్‌లు, మండే స్వభావం ఉన్న వస్తువులను దూరంగా ఉంచాలి. అలాగే వంట చేసే సమయంలో వదులుగా, వేలాడుతున్న దుస్తులు ధరించరాదు. లైటర్ వెలిగించిన తర్వాత మాత్రమే గ్యాస్ బర్నల్ నాబ్ తిప్పాలి. గ్యాస్ లీకైతే భయపడకుండా వెంటనే రెగ్యులెటర్ ఆపేయాలి. అదే సమయంలో ఎలక్ట్రిక్ స్విచ్‌లు తాకరాదు. ఆన్ లేదా ఆఫ్‌చేయడం ఏది చేయరాదు. గాలి వెలుతురు కోసం కిటికీలు.. తలుపులు తెరవాలి. గ్యాస్ లీక్ మండుతున్న సిలిండర్ పై కాటన్ క్లాత్ తడిపి వేయడం వల్ల మంటలు ఆగిపోతాయి.

ప్రయాణ సమయంలో..

కారులో లేదా ఇతర వాహనాల్లో సుదూర ప్రాంతాలకు ప్రయాణించే సమయంలో వాహనంపై అధిక ఉష్ణోగ్రతలు ప్రభావం చూపే అవకాశం ఉంది. పెట్రోల్, డీజీల్ ట్యాంకు పూర్తిగా నింపొద్దు. అధిక వేడి ప్రభావంతో ట్యాంకులో గ్యాస్ వ్యాకోచం చెందవచ్చు. వేసవిలో గంటల తరబడి ప్రయాణం చేస్తే ఇంజన్ వేడెక్కే అవకాశం ఉంది. వాహన వైరింగ్ కాలిపోవచ్చు. ఇవి జరగకుండా జాగ్రత్తలు పాటించాలి.

విద్యుత్ పరికరాలతో జాగ్రత్త..

విద్యుత్ కారక అగ్ని ప్రమాదాల నివారణకు నిపుణుల పర్యవేక్షణలో పరికరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇండియన్ స్టాండర్డ్ మార్కు ఉన్న పరికరాలు మాత్రమే వినియోగించాలి. అధిక ఓల్టేజీ విద్యుత్ ఉపకరణాలకు, త్రి పిన్‌సాకెట్‌లకు ఎర్త్ తప్పనిసరిగా ఉపయోగించాలి. ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్ చార్జింగ్ సాకెట్‌లను బెడ్ దగ్గర పెట్టుకోరాదు. విద్యుత్ పరికరాలకు నిప్పు అంటుకుంటే ఎట్టి పరిస్థితులతో నీళ్లతో ఆర్పరాదు. ఎందుకంటే షాక్ కొట్టే ప్రమాదం ఉంటుంది.



కూకట్‌పల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో ఫ్యాక్టరీలో ఎగిసిపడుతున్న మంటలు (ఫైల్)

అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలి..

విద్యాసంస్థలు.. బహుల అంతస్తులు భవనాలు.. ఆస్పత్రులు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అత్యవసర మార్గాల తలుపులకు తాళాలు వేయరాదు. బయటకు వెళ్లే మార్గాల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. నిబంధనల ప్రకారం అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసి వాటి పనితీరు పరిశీలించుకోవాలి. ఫైర్ పరికరాల వాడకంపై అవగాహన కల్పించాలి. దుస్తులకు నిప్పంటుకుంటే పరిగెత్తకూడదు.. నేలపై దొర్లడం.. లేదా దుప్పటి చుట్టుకోవడంతో మంచిది. కాలిన శరీరభాగంపై చల్లని నీరు పోయరాదు. అలాగే గదిలో మంటలు వ్యాపించి ఉన్న సమయంలో తలుపులు తీయకూడదు. అసమయంలో లిఫ్టు కూడా ఎక్కకూడదు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు 101 నంబర్‌కు ఫోన్ చేసి అగ్నిమాపకశాఖకు సమాచారం ఇవ్వాలి. సోమవారం నుంచి ఈనెల 20 వరకు అగ్నిమాపక శాఖ వారోత్సవాలు జరుపుకొనున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

ఏదోఒక చోట.. ప్రమాదం

- ప్రశాంత్‌నగర్ ఇండస్ట్రియన్ ఏరియాలో 2024, ఫిబ్రవరి 23న పేపర్లు తయారుచేసే ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో చుట్టుపక్కల ఉన్న వారందరూ భయభ్రాంతులకు గురయ్యారు. మంటలు ఎగిసిపడుతుండటంతో స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగి నీళ్ల చల్లుతూ మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. దాంతో అక్కడి ప్రాంతవాసులు ఊపిరి పీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన చిన్న ప్రమాదం మొత్తం ఫ్యాక్టరీనే బూడిద చేసింది. దీంతో లక్షల రూపాయాల నష్టం వాటిల్లింది.
- ఆ వెంటనే ఏప్రిల్‌లో కాపర్ రిసైక్లింగ్ ప్లాంటులో ఒక్కసారిగా ఎగిసిపడిన మంటలతో రిసైక్లింగ్ ప్లాంటులో ఉన్న వైర్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలు వ్యాప్తి చెంది పక్క కంపెనీలో సైతం అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఎలక్ట్రిక్ సామగ్రి దెబ్బతింది. కోటి రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.
- కొద్ది రోజుల క్రితం వివేకానందనగర్ పరిధిలో ఉన్న రెస్టారెంట్‌లో మంటలు చెలరేగగా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ఇలా తరచూ ఎక్కడో ఓచోటా అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

జోష్‌బాబు కుటుంబాన్ని ఆదుకోవాలి

- అతడి మృతికి కారణమైన కానిస్టేబుల్‌ను డిస్మిస్ చేయాలి

బాలానగర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహంతో ఐడీపీఎల్ గేటు వద్ద ఆర్టీసీ బస్సు కింద పడి జోష్‌బాబు మృతి చెందగా అతడి కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అతని మరణానికి కారణమైన ట్రాఫిక్ కానిస్టేబుల్ గోపాల్‌ను విధుల నుంచి డిస్మిస్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ చాలానాలను గాలికి వదిలేసి భౌతిక చలాన్ల పేరుతో ట్రాఫిక్ సిబ్బంది వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తూ వారి మరణాలకు కారణమవుతున్నారన్నారు. చలానాలను కట్టించుకునే క్రమంలో వాహనదారులను ఎక్కడ పడితే అక్కడ ఆపి ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఎవరైనా సరే వాహనం ఆపకుంటే హెల్మెట్ లేదా షర్టు కాలర్ పట్టుకుని లాగుతున్నారని, దీంతో వాహనాలు అదుపు తప్పిన వాహనదారులు రోడ్డు ప్రమాదానికి గురై చనిపోతున్నారన్నారు. వీరి మరణంతో కుటుంబం రోడ్డు పాలవుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ట్రాఫిక్ సిబ్బంది తమ పద్ధతిని మార్చుకోవాలని హితవుపలికారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

బాలానగర్‌లో వృద్ధుడి మృతి

- పెయింటర్‌గా గుర్తించిన పోలీసులు
- మృతదేహం కుటుంబ సభ్యులకు అప్పగింత



వృద్ధుడి మృతదేహం

బాలానగర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఒక వృద్ధుడు మృతదేహన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విమల్ థియేటర్ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వృద్ధుడి మృతదేహన్ని పరిశీలించగా ఫోన్ నంబర్ లభించిందన్నారు. దాని ఆధారంగా అతడి పేరు మాథ్యూ(50) అని పోలీసులు గుర్తించారు. ఎర్రగడ్డలో నివాసముంటున్నాడు. ఐదేళ్ల క్రితం భార్యాభర్తల మధ్య గొడవతో ఇంటి నుంచి బయటకు వచ్చాడు. పెయింగ్ పని చేసుకుంటూ రోడ్ల పక్కన పడుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అప్పుడప్పుడు అతడికి మూర్ఛ వస్తున్నది. అదే కారణం వల్ల చనిపోయి ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. మాథ్యూ కుమారుడు చందూకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా విశేష పూజలు


విశేష అలంకరణతో స్వామివారు

ఖేల్‌కాలనీ, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): చైత్ర మాసం.. స్వాతినక్షత్రం సందర్భంగా సోమవారం శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో ప్రధాన అర్చకుడు భార్గవ్ ఆధ్వర్యంలో స్వామికి విశేష పంచామృతాభిషేకం, అర్చనలు నిర్వహించారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల శ్రీ వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానంలో గల లక్ష్మీనరసింహ స్వామికి 108 సుగంధ నదీజాలలతో కూడిన ద్రవ్యాలు, మధు,ఫల రసాలతో అభిషేకం గావించారు. మహా పంచామృతాభిషేకం, తామర పువ్వులతో పుష్పార్చన, హోమం, సాయంత్రం దివ్య కల్యాణం కనుల పండువగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా విషూ వేడుకలు

ఖేల్‌కాలనీ, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్‌లో నివాసముంటున్న కేరళవాసులు తమ కుటుంబాలతో కలిసి విషూ పర్వదినం ఘనంగా జరుపుకొన్నారు. కాలనీలోగల పలు దేవాలయాల్లో విశేష పూజలు జరిపారు. అయప్ప స్వామి దేవాలయంలో స్వామి వారి నామస్మారణ మార్మోగింది. కేరళ సంప్రదాయబద్ధంగా, పంచవాయిద్యాల నడుమ అయప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోగల గణపతి, కుమారస్వామి ఆలయాల్లో అభిషేకాలను జరిపారు. స్థానిక భజనమండలి ఆధ్వర్యంలో ఆలపించిన శ్రోతలను అలరించాయి.

రజతోత్సవ సభకు జనసమీకరణ

గచ్చిబౌలి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ మహాసభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి జనసమీకరణ జరుగుతోంది. పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమనేత, మాజీ కార్పొరేటర్ కొమిరి శెట్టి సాయిబాబా ఈ బాధ్యతలు చూస్తున్నారు. మూడు రోజులుగా నియోజకవర్గంలోని పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమనేతలను కలుస్తున్నారు. ఐదు వేల మందిని తరలించేందుకు కృషి చేస్తున్నారు.



మసీదు బండ హనుమాన్ దేవాలయం వద్ద 100 అడుగుల రోడ్డులో, ప్రభుపాద కాలనీ నుంచి మసీదు బండ గ్రామానికి వచ్చే రోడ్డులో ఉన్న మ్యాన్‌హోల్స్ వద్ద పాతిన కర్రలు

మ్యాన్‌హోల్స్ నిర్వహణ ఇలాగేనా?

గచ్చిబౌలి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పాడైపోయిన మ్యాన్‌హోల్స్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట అనేక మంది వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. తరచూ ప్రమాదాలు జరగడంతో స్థానికులు మ్యాన్‌హోల్స్ వద్ద స్థానికులు కర్రలను ఏర్పాటు చేశారు. హనుమాన్ దేవాలయం వద్ద, ప్రభుపాద కాలనీ నుంచి మసీదు బండ గ్రామానికి వచ్చే రహదారిలో ఈ దుస్థితి... వీటిపై ఫిర్యాదు చేసినా ఎవరూ పటించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


సంతానం కలగడం లేదని మనోవేదన

● ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

మియాపూర్, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): సంతానం కలగడం లేదని మనోవేదనతో ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మియాపూర్ వైశాలినగర్ కాలనీలో బటర్‌ఫ్లై అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే విక్రమ్‌రెడ్డి, సింధు(28) 2018లో వివాహం చేసుకున్నారు. కొన్ని రోజుల పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసి ప్రస్తుతం ఇంటి వద్దే సింధు ఉంటుంది. కొంతకాలంగా సంతానం కలగడం లేదని కుటుంబ సభ్యులతో చెప్పుకుని బాధపడుతుండేది. ఈ క్రమంలో ఈనెల 7న విక్రమ్‌రెడ్డి తల్లిదండ్రులు ఊరికెళ్లారు. ఇంట్లో సింధు ఒక్కతే ఉంది. రోజూ తల్లిదండ్రులు, సోదరి ఫోన్ చేసి ఆమె మాట్లాడుతుండేవారు. సోమవారం ఉదయం నుంచి ఆమె సోదరి మౌనిక కాల్స్ చేస్తున్నా ఎత్తడం లేదు. అనుమానంతో సింధు ఉంటున్న అపార్ట్‌మెంట్‌కు మౌనిక చేరుకొని తలుపులు కొట్టగా తీయలేదు. స్థానికుల సహాయంతో తలుపులు బద్దలుకొట్టి చూస్తే ఫ్యాన్‌కు ఉరేసుకొని విగతజీవిగా కనిపించింది. మియాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న వారు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతురాలి కుటుంబసభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పిల్లలు పుట్టకపోవడంతో మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని పేర్కొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేడ్కర్

శేరిలింగంపల్లి జోన్, బృందం ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పేదల పెన్నిధి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, పలువురు నేతలు కొనియాడారు. సోమవారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆయన చిత్రపటాలు, విగ్రహాల వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. పలు రాజకీయ పార్టీ నాయకులు, సామాజిక, సేవా, ప్రజా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


మియాపూర్ మక్తామహబూబ్‌పేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్


హైదర్‌నగర్‌లో... నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


మహంకాళినగర్‌లో..


వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి, రంగారావు


మియాపూర్‌లో... కార్పొరేటర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో


కొండాపూర్ పోలీస్ బెటాలియన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కమండెంట్ రామకృష్ణ


మియాపూర్ ఎంఏనగర్‌లో దళిత సంఘం ఆధ్వర్యంలో....


వేమన కాలనీలో నివాళులర్పించిన రవియాదవ్, బీజేపీ నాయకులు


పూలమాలలు వేస్తున్న భెల్ ఈడీ కె. భరణీధర్ రాజా


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి


అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


పూలమాలలు వేస్తున్న బీజేపీ నాయకుడు కంజర్ల కృష్ణమూర్తి

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన తప్పనిసరి


ప్రచార పత్రాలను ఆవిష్కరిస్తున్న సీఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన పెంచుకోవడంతో పాటు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవ్చని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) అసిస్టెంట్ కమాండెంట్ కె.సెబాస్టిన్ పేర్కొన్నారు. జాతీయ అగ్నిమాపక దినోత్సవాన్ని సోమవారం బీహెచ్ఈఎల్ పరిశ్రమలో గల సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కార్యాలయంలో యాజమాన్య సహకారంతో ఆయన నిర్వహించారు. అగ్నిప్రమాదాలపై నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిత్యం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్మికులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జాతీయ అగ్నిమాపక దినోత్సవాన్ని యేటా ఏప్రిల్ 14న నిర్వస్తున్నామని తెలిపారు. 1944,ఏప్రిల్ 14న ముంబయి ఓడరేవులోని విక్టోరియా డాక్‌యార్డ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతిచెందిన వారికి సంతాపంగా యేటా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రజలకు, విద్యార్థులకు, ఉద్యోగులు, కాలనీవాసులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేందుకు వారంరోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఇన్‌స్పెక్టర్ బీఎస్.భండారీ తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాజెక్ట్ మిత్రను ప్రారంభించుకోవడం సంతోషం


ప్రాజెక్టు మిత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, అధికారులు

రాయదుర్గం, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సంక్షేమ వసతిగృహంలో ప్రాజెక్ట్ మిత్రను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ బాలికలు, బాలుర పాఠశాలలో ప్రాజెక్ట్ మిత్ర కార్యక్రమాన్ని సెక్రటరీ అలుగు వర్షిని, జాయింట్ సెక్రటరీ సక్కునాయక్, సుధీర్‌కుమార్, భీమయ్య, వివేకానందతో కలిసి ఆయన ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని రకాల మంచి వసతులతో పాటు, నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని గొప్ప నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రతి సంక్షేమ వసతి గృహంలో దాన్ని ప్రారంభించారన్నారు. ఫోన్ ఏర్పాటు చేసి తల్లిదండ్రులతో విద్యార్థులు మాట్లాడుకోవడం వారి యోగక్షేమాలు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. తద్వారా విద్యార్థులు మానసికంగా మరింత అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన, బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట చలపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు గణేష్‌ముదిరాజ్, ప్రసాద్, ఎండీ ఇబ్రహీం, రాజునాయక్, అనిల్, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీశైలం, నగేష్, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్, పింటు, శ్రీనివాస్, రాజేష్, లక్ష్మణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.


చెరువును పరిశీలిస్తున్న గోపన్‌పల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శంకరిరాజుముదిరాజ్, మత్స్యకారులు

కలుషిత నీటితోనే చేపల మృత్యువాత

రాయదుర్గం,ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లిలోని సర్వే నంబర్ 33లోని చిన్నపెద్ద చెరువులో హెచ్ఎండీఏ నుంచి వస్తున్న మురుగు చేరడంతో చేపలు మృత్యువాత పడుతున్నాయని గోపన్‌పల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శంకరిరాజుముదిరాజ్ ఆవేదనవ్యక్తం చేశారు. సోమవారం చెరువును పరిశీలించారు. చిన్నపెద్ద చెరువులో చేపల పెంపకం చేపట్టి మత్స్యకారులు జీవనోపాధి పొందుతున్నారన్నారు. కొంతకాలంగా మురుగు చెరువులో కలవడంతో చేపలు మృత్యువాత పడుతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 25 క్వింటాళ్ల చేపలు మృత్యువాత పడ్డాయన్నారు. దీనిపై హెచ్ఎండీఏ, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. దీంతో రోజురోజుకు ఇవి మృత్యువాత పడుతూనే ఉన్నాయని తెలిపారు. దీంతో మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్నారని అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

బాలానగర్ ఘటనపై సమగ్ర దర్యాప్తు : డీసీపీ

హైదరబాద్ సిటీ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): బాలానగర్‌లో ఆదివారం జరిగిన ఘటనలో మోటార్ సైకిలిస్టు మృతిచెందడం చాలా బాధాకరమని, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారని బాలానగర్ డీసీపీ టి.సురేష్ కుమార్ తెలిపారు. ఈ విషయమై ట్రాఫిక్ పోలీసు కానిస్టేబుల్‌పై వచ్చిన ఆరోపణలు వాస్తవానికి దూరంగా ఉన్నాయన్నారు. వాహనాలపై ఉన్న చలానాల వసూలు కోసం చేపట్టిన తనిఖీల సమయంలో మోటార్ సైకిలిస్టు జోషబాబును కానిస్టేబుల్ ఎ.గోపాల్ ఆపేందుకు ప్రయత్నించారన్నారు. ఈ సమయంలోనే అక్కడి నుంచి వెళ్లిపోయే క్రమంలో మరో మోటార్ సైకిల్ ఢీకొనడంతో కిందపడిపోగా వేగంగా దూసుకొచ్చిన ఆర్టీసీ ఢీకొట్టిందన్నారు. దీంతో అతను మృతిచెందాడని పేర్కొన్నారు. దీనిపై సోషల్ మీడియా, కొన్ని ప్రసార మాధ్యమాల్లో కానిస్టేబుల్ మద్యం తాగి ఉన్నట్లు వార్తలు వచ్చాయన్నారు. ఇది నిజం కాదన్నారు. కానిస్టేబుల్ మద్యం తాగారా లేదా అన్న విషయాన్ని తెలుసుకునేందుకు ఆస్పత్రికి తరలించారని, రక్త పరీక్షలతో పాటు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేశారన్నారు. రిపోర్టులో మద్యం తీసుకోలేదని తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజీ ఆధారంగా బాలానగర్ పోలీసులు సమగ్రమైన విచారణ చేస్తున్నారన్నారు. ఈ సంఘటనపై సెక్షన్ 106(1) బీఎన్ఎస్ఎస్ కింద క్రైం నంబర్ 191/2025 కేసు నమోదైందని డీసీపీ తెలిపారు.



నత్తనడకన అభివృద్ధి పనులు

● ఇబ్బందుల్లో వాహనదారులు, స్థానికులు ● నిత్యం ట్రాఫిక్‌జాంతో నరకయాతన

మియాపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఏడాదిగా ఒక్క అడుగు ముందుకు పడలేదంటే అతిశయోక్తి కాదు. అప్పటికే పనులు చేపట్టిన ప్రారంభ ప్రాంతంతోపాటు ఆయాచోట్ల సూచిక బోర్డులు, ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న అంతర్గత రహదారుల వద్ద డైవర్షన్ బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో వాహనదారులు తికమకకు గురవుతున్నారు. అలాగే ట్రాఫిక్ జామ్‌తో చిక్కుకుని అల్లాడిపోతున్నారు. ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టకపోవడంతోపాటు కాంట్రాక్టర్లు గడువులోగా పూర్తిచేయక పోవడమేనని తెలుస్తోంది.

రెండేళ్లలో చందానగర్ హుడాకాలనీ నుంచి హాఫీజ్‌పేట ఫ్లైఓవర్‌కు ఉన్న మంజీరా రోడ్డులో తాగునీటి పైపులైన్ల లీకేజీలతో రోడ్డంతా గుంతలమయంగా మారింది. దీనిపై కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో ఏడాది క్రితం పాత మంజీరా పైపులైన్‌లకు మరమ్మతులతో పాటు కొత్తలైన్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే హుడాకాలనీ, ఆర్టీసీ కాలనీ నుంచి హాఫీజ్‌పేట మంజీరా పైపులైన్ రోడ్డు వరకు రోడ్డు పనులు ప్రారంభించారు. ఏడాది గడిచినా ఈ పనులు పూర్తికాకపోవడంతో గుంతలమయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు గుంతల్లో చేరి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. రోడ్డు తవ్విన మట్టికుప్పలను అదే రోడ్డులో అడ్డదిడ్డంగా పడేశారు. అయితే అభివృద్ధి పనులు ఎక్కడి నుంచి చేస్తున్నారు.. హెచ్చరిక బోర్డులు, స్టాపర్స్ కాని కనిపించవు. పైగా ప్రధాన రోడ్డు నుంచి ఉన్న లింకురోడ్లు అన్ని మూసివేశారు. రెండు కిలోమీటర్ల ప్రయాణానికి కాస్త నాలుగైదు కిలోమీటర్లు తిరిగిరావాల్సిన దుస్థితి. ఈ విషయమై వాహనదారులు మండిపడుతున్నారు. డబుల్‌రోడ్డు వన్‌వేగా మారడం, 40నిమిషాలకు పైగా ప్రయాణం ఉండటం, అందులోనూ యూటర్న్‌ల వద్ద వాహనదారులు అడ్డదిడ్డంగా వస్తున్నారు. అంతర్గత రోడ్ల ద్వారా ప్రధాన రహదారికి చేరుకుంటున్నారు. ఇక రాత్రిపూట స్థానిక ఏరియా దారుల గుండా ప్రయాణించే వాహనదారులు గుంతలు కనిపించక, వీధిదీపాలు వెలగక అంధకారంలో ప్రమాదాలకు గురవుతున్నారు. కొంతమంది వనవే ఉందని తెలియక మట్టికుప్పలు అడ్డుగా ఉన్నంత వరకు వెళ్లి మళ్లీ వెనక్కి వస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్డు పనులు వేగవంతం చేయాలని, సూచిక బోర్డులు, రోడ్డు డైవర్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

పనుల్లో కొంత ఆలస్యం నిజమే

పైపులైన్లు, రోడ్డు పనులు ఒకేసారి జరుగుతున్నాయి. దీంతో కొంత ఆలస్యం అవుతున్నది. పనుల్లో వేగం పెంచి త్వరలోనే పూర్తి చేస్తాం. అదేవిధంగా చాలా ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేశాం. పరిశీలించి ఏర్పాటు చేయని ప్రాంతాల్లో వాటిని అందుబాటులోకి తెస్తాం.

\- దుర్గాప్రసాద్, డీఈ

సమస్యలు ఎక్కువయ్యాయి



ఏడాదిగా రోడ్డు పనులు సాగుతున్నాయి. దీంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ట్రాఫిక్‌జామ్. రహదారిపై ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటంతో వాహన దారులు కాలనీ రహదారులపై స్పీడ్‌గా రావడంతో వృద్ధులు, చిన్నారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

\- మల్లారెడ్డి, స్థానికుడు



అతిథులకు జ్ఞాపికలు అందజేస్తున్న నిర్వాహకులు

పల్లవి ఇంటర్నేషనల్ పాఠశాలలో 2కే సైక్లోథాన్

నిజాంపేట్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మల్లంపేటలోని పల్లవి ఇంటర్నేషనల్ పాఠశాలలో 2 కే సైక్లోథాన్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పర్యావరణ స్పృహ ప్రపంచ సామరస్యాన్ని ప్రోత్స హించడానికి ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల చైర్మన్ మల్కా కొమరయ్య, మల్కా పల్లవి, డైరెక్టర్ సునీల్‌కుమార్ నేతృత్వంలో 2 కే సైక్లోథాన్ నిర్వహించారు. కార్యక్రమంలో 2 వందల మందికి పైగా విద్యార్థులు వారి తల్లి దండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రపంచ శాంతిని సమర్థించే నినాదాలతో కూడిన ప్ల కార్డులను ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ కబడ్డీ ఆట గాడు ప్రేమ్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల పాఠ్యాంశంలో క్రీడలను సమగ్రపరిచే ప్రాముఖ్యంపై ఆయన మాట్లాడారు. సైకిల్‌హగ్, యజమానులు సురేష్, కామేశ్వరి, థాన్సీ ఆస్పిటాలిటీ సర్వీసెస్ యజమాని విజయ్ కుమార్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు కంగారు పడకుండా అధికారుల సూచనలు మేరకు నడుచుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ పేట్‌బషీరాబాద్ దండమూడి ఎన్‌క్లేవ్‌లోని ఆయన కార్యాలయం వద్ద తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జన్సీ, సివిల్ డిఫెన్స్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను వివేకానంద్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులకు తప్పని సరిగా తెలియజేయాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలను అధికారులు వివరించినప్పుడు జాగ్రత్తగా విని, వాటిని పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ వి.శేఖర్‌రెడ్డి, ఫైర్‌శాఖ సిబ్బంది. డి. కరుణాకర్, డీరోజీ, కృష్ణ, డి. సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్



కుంగిన మ్యాన్‌హోల్

షాపూర్‌నగర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): రద్దీగా ఉండే గల్లీలో మ్యాన్‌హోల్ అడుగు లోతు కుంగి వాహనదారులు, పాదచారులకు ప్రమాదకరంగా మారింది. షాపూర్‌నగర్ ఈఎస్ఐ ఆస్పత్రి పక్కనే ఉన్న గాజులరామారం ప్రధాన రహదారికి ఎదురు గల్లీలో కొంతకాలంగా మ్యాన్‌హోల్ కుంగి ప్రమాదకరంగా మారినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మ్యాన్‌హోల్‌కి మరమ్మతులు చేసి ప్రమాదాన్ని నివారించాలని కోరుతున్నారు.



ఎండ తీవ్రతకు తట్టుకునేందుకు లెమన్ సోడా తాగుతున్న ప్రయాణికులు

పెరిగిన ఎండ తీవ్రత

- చల్లని పానీయాలతో ఉపశమనం పొందుతున్న ప్రజలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): నగరంలో రోజు రోజుకు ఎండల తీవ్రత పెరుగుతోంది. భానుడి భగ భగలకు ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. సూర్య ప్రతాపానికి కొందరు తట్టుకోలేక ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. దీంతో పలుప్రాంతాల్లోని రహదారులు నిర్మానుష్యంగా మారాయి. అత్యసవరమైతే తప్ప బయటకు రాకుండా ఇళ్లలోనే ఉంటూ పనులను చక్కబెట్టుకుంటున్నారు. సోమవారం 36 డిగ్రీలకు పైగా ఎండల తీవ్రత నమోదైనట్లు నిపుణులు తెలుపుతున్నారు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో ఇంటి నుంచి బయటకు వచ్చే ప్రజలు, వాహనదారులు తాత్కాలిక ఉప శమనం కోసం శీతల పానీయాల వైపు కాకుండా సోడా, లెమన్ సోడా, చెరుకు రసాలను తాగుతూ ఎండ నుంచి కాస్త ఉప శమనం పొందుతున్నారు.



ఎస్‌బీఐ బ్యాంక్ ప్రక్క వీధిలో పేరుకు పోయిన చెత్త

నిజాంపేట్‌లో రోడ్లపైనే చెత్త కుప్పలు

నిజాంపేట్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ గ్రామంలో ఆంజనేయ దేవాలయం రోడ్డులో ఉన్న ఎస్‌బీఐ బ్యాంక్ ముందు రోడ్డు ప్రక్కన పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కలిగేలా చెత్త దర్శనం ఇస్తుంది. బ్యాంక్ ప్రక్కన గల్లీలో చెత్త కుప్పలుగా పేరుకు పోయింది. ఈ సమస్యతో స్థానికులు, బ్యాంక్ వచ్చే ఖాతాదారులు, ఆ రోడ్డు ప్రక్కను ప్రయాణించే ప్రజలు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కార్పొరేషన్‌లో పని చేసే ఉద్యోగులు, సిబ్బంది, నిజాంపేట్ గ్రామంలో నివాసం ఉంటున్న వివిధ పార్టీల నాయకులు ఈ రోడ్డు మీదనే రాకపోకలు సాగిస్తూ ఉంటారు. అయినా దీనిపై తగిన చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. కనీసం ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు చెత్తను తొలగించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఫుట్‌పాత్‌లపై అక్రమ పార్కింగ్



పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): నిత్యం ట్రాఫిక్ పోలీసులు చలాన్‌లపై దృష్టి పెడుతున్నారే కానీ పాదచారులు నడిచే ఫుట్‌పాత్‌లపై అక్రమంగా పార్క్ చేసినా పట్టించుకోరు. ఐడీపీఎల్ చౌరస్తా నుంచి బాలానగర్ వైపు వెళ్లే ఫుట్‌పాత్‌పై ఉదయం వేలలో ప్రైవేట్ వాహనాలు అక్రమంగా పార్క్ చేయడంతో పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు చలాన్‌లపై ఉన్న శ్రద్ధను అక్రమ పార్కింగ్‌లు చేస్తున్న వాహనాలపై పెట్టాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.



సూరారంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద, దళితసంఘాల నాయకులు



దుండిగల్‌లో స్థానికులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



సూరారం అంబేడ్కర్ భవన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ నాయకులు

ఘనంగా అంబేడ్కర్ జయంతి

జోన్‌బృందం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): సమానత్వం, స్వేచ్ఛ వంటి మౌలిక హక్కులతో ప్రజలంతా సమానేమని చాటిన గొప్ప సామాజికవేత్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అని బీఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా నియోజకవర్గంలోని పలు డివిజన్లలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం సూరారంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రావు భవన్‌లో ఆయన మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ వంటి మౌలిక హక్కులతో ప్రజలంతా సమా నేమని చాటిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అన్నారు. నేటి సమాజంలో ప్రతీ ఒక్కరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు.



కొంపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, తదితరులు



బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌లో అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న కాసాని వీరేష్



నిజాంపేట్ అంబేడ్కర్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు శ్రీనివాస్



మెట్‌కానీగూడలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, అంజనేయులు, సత్యనారాయణ



జీడిమెట్ల డిపోలో పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కీలుకానీ లక్ష్మణ్, సీపీఎం నాయకులు



షాపూర్‌నగర్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు, ఐద్వా నాయకులు



బాచుపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



జీడిమెట్ల ఈఎస్ఐ డిస్పెన్సరీలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డాక్టర్ రవీందర్‌గౌడ్



జగద్గిరిగుట్టలో పూలమాల వేసి నివాళులర్పించి స్వీట్లు తినిపిస్తున్న కార్పొరేటర్ కె.జగన్



బహదూర్‌పల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి



నిజాంపేట్ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన కాసాని వీరేష్, మేకల వెంకటేష్, రంగరాయ ప్రసాద్ తదితరులు



కుత్బుల్లాపూర్‌లో నివాళులర్పిస్తున్న యువ నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు కేపీ విశాల్‌గౌడ్



దేవేందర్‌నగర్ చౌరస్తాలో నివాళులర్పించి, కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకున్న కాలనీ వాసులు



రావినారాయణరెడ్డినగర్‌లో నివాళులర్పిస్తున్న కాలనీ ప్రెసిడెంట్ సాతాల గోపాల్



కొంపల్లిలో నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ అవినాష్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి

కుత్బుల్లాపూర్‌లో అధ్వానంగా పారిశుధ్యం



బాపునగర్‌లో చెత్తలో సంచరిస్తున్న పందులు



రాంరెడ్డినగర్‌లో బాక్స్ డ్రైనేజీ లైన్‌లో తీసి వెలుపల వేసి తీయకుండా వదిలేసిన మట్టి కుప్పలు

- అనారోగ్యాల బారిన పడుతున్న ప్రజలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో పారిశుధ్యం అధ్వానంగా మారింది. ఎక్కడ పడితే అక్కడ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. పలు వీధుల్లో డ్రైనేజీ పైప్‌లైన్‌ల నుంచి తీసిన మట్టిని తొలగించి వెలుపల వేసి తీయకుండా వదిలేశారు. అక్కడక్కడ పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ అప్పుడప్పుడు వర్షాలు కురుస్తుండడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. సాయంత్రం నుంచి దోమలు ఇళ్లలో సంచరిస్తూ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

- కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని రామిరెడ్డినగర్ హనుమాన్ దేవాలయం నుంచి సూర్యనగర్ వరకు గల బాక్స్ డ్రైనేజీ లైన్‌లో నుంచి మట్టిని తీసిన సిబ్బంది బయటవేసి తీయడం మరిచారు. దీంతో ఆ మట్టి కుప్పల నుంచి దుర్వాసన వస్తుందని స్థానికులు తెలిపారు.
- బాపునగర్ నుంచి శ్రీరాంనగర్ వెళ్లే మిలిటరీ ప్రహరీ పక్కన చెత్త కుప్పలు పేరుకుపోవడంతో పందులకు ఆవాసంగా మారింది. నిత్యం పందులు ఆ చెత్తలో తిరిగి ఇళ్ల వద్ద తిరుగుతుండడంతో దుర్గంధం వస్తుందని స్థానికులు ఆందోలన వ్యక్తం చేస్తున్నారు. మా కాలనీపై పారిశుధ్య విభాగం అధికారులు సవతితల్లి ప్రేమను చూపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.
- వాజ్‌పాయినగర్ గోపయ్య గల్లీలో పారిశుధ్య వ్యవస్థ మరీ అధ్వానంగా మారింది. వర్షం వచ్చిందంటే చాలు రోడ్లపై నిలిచి ఎండలు కొట్టినప్పుడు మాత్రమే నీరు ఆవిరవుతుంది తప్ప.. కింది వైపు వెళ్లేందుకు ఎలాంటి ఆస్కారం లేదు. నీరు నిల్వ ఉండి మురుకి కుంటగా మారుతుందని స్థానికులు తెలుపుతున్నారు.

సమస్యను పరిష్కరిస్తాం: డీసీ

ఈ విషయంపై కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహను వివరణ కోరగా.. సంబంధిత కాలనీలలో పర్యటించి సమస్యలను తెలుసుకుంటాను. మరోసారి సమస్య పునరావృతం కాకుండా చూస్తానని హామీ నిచ్చారు.



పైప్‌లైన్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

గాజులరామారం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): 12 రోజులకు ఒక సారి నీటి సరఫరా అనే శీర్షిక సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి జలమండలి అధికారులు స్పందించారు. బస్తీలో జలమండలి అధికారులు పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకుని సిబ్బందిచే పైప్ లైన్‌లకు మరమ్మతులు చేయించారు. నీటి సమస్యలను పరిష్కరించినందుకు ఆంధ్రజ్యోతికి బాలయ్యనగర్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.



కార్మికులకు సూచనలు చేస్తున్న చంద్రశేఖర్, గణేష్

కార్మికులకు సర్టిఫికెట్ల ప్రదానం

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ఆరు రోజుల పాటు ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ పెయింట్స్ అకాడమి ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. పెయింటింగ్ కోర్సు పూర్తిచేసుకున్న కార్మికులకు సోమవారం ఏషియన్ అకాడమి తరపున చంద్రశేఖర్, గణేష్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఎన్నికోట్లు వెచ్చించి ఇల్లు కట్టుకున్నా, కొనుగోలు చేసినా ఆ ఇంటి పెయింటింగ్స్‌ను బట్టి ఎంత అందంగా ఆకర్షణీయంగా ఉందో పసిగట్టవచ్చు. అంత ముఖ్యమైన పనిచేస్తున్న కార్మికులు ఎలా పడితే అలా కాకుండా క్రమ పద్ధతిలో పెయింటింగ్ వేయడంతో మీకు మరిన్ని ఆర్డర్లు రావడంతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు సాంబశివరావు, శ్రీకాంత్, యోగానందం, సలీం తదితరులు ఏషియన్ పెయింట్స్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



క్వారీ గుంతలో మట్టిని పోసి చదును చేసిన దృశ్యం

ప్రభుత్వ భూమి కబ్జా

- పట్టించుకోని అధికారులు

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్నా.. అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని పేట్ బషీరాబాద్ సర్వే నంబర్ 25/1లోని రంగారెడ్డి బండలో ప్రభుత్వ స్థలాన్ని ఏకంగా చదును చేసి గదులను నిర్మిస్తున్నారు. వరుసగా మూడు రోజుల నుంచి సెలవులు రావడంతో ఇదే అదునుగా భావిస్తున్న కబ్జాదారులు క్వారీ గుంతలను పూడ్చివేసి సమాంతరంగా మట్టిని నేర్పారు. ఇదంతా స్థానికంగా ఉన్న ఓ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధి అండతో ఆ పార్టీ మహిళా నాయకురాలు స్వయంగా దగ్గరుండి 1500 గజాల స్థలంలో పనులు చేయిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా.. అమ్యామ్యాలకు దాసోహమై ప్రభుత్వ స్థలాన్ని ధారాదత్తం చేస్తారా..? అనేది వేచి చూడాల్సిందే.



పార్కును అభివృద్ధి చేయక ముందు, చేసిన తర్వాత

వినియోగంలోకి నందనవనం కాలనీ పార్కు

నిజాంపేట్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి నందనవనం కాలనీలో ఉన్న చిన్న పిల్లల పార్కును అభివృద్ధి చేయడానికి మున్సిపల్ కార్పొరేషన్, నాయకులు పట్టించుకోవడంలేదు. దీంతో స్థానికులు ట్రిబుల్ ఆర్ టీంను సంప్రదించి పార్కులో పేరుకున్న చెత్త, ఇతర సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ట్రిబుల్ ఆర్ టీం సభ్యులు వెంటనే పార్కును శుభ్రపరిచారు. మున్సిపల్ అధికారులు దీనిని ఆదర్శంగా తీసుకుని పూర్తిగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

బాలానగర్‌లో వృద్ధుడి మృతి

బాలానగర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఓ వృద్ధుడు మృతదేహన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విమల్ థియేటర్ సమీపంలో వృద్ధుడి మృతదేహన్ని పరిశీలించగా ఫోన్ నంబర్ లభించిందన్నారు. దాని ఆధారంగా అతడి పేరు మాథ్యూ(50) అని పోలీసులు గుర్తించారు. ఐదేళ్ల క్రితం భార్యాభర్తల మధ్య గొడవతో ఇంటి నుంచి బయటకు వచ్చాడు. పెయింగ్ పని చేసుకుంటూ రోడ్ల పక్కన పడుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అప్పుడప్పుడు అతడికి మూర్ఛ వస్తున్నది. అదే కారణం వల్ల చనిపోయి ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. మాథ్యూ కుమారుడు చందూకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చలివేంద్రం ప్రారంభం



ఆరంజ్ జ్యూస్‌ను పంపిణీ చేస్తున్న తుమ్మల మోహన్ కుమార్

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లో హోప్ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డా. బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండలను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ఏర్పాటు చేశామని నిర్వాహకులు తుమ్మల మోహన్ కుమార్ తెలిపారు. తొలిరోజు మజ్జిగ, ఆరంజ్ జ్యూస్‌ను పంపిణీ చేశారు. వేసవి ముగిసే వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చల్లని నీరు అందుబాటులో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో వి. నాయుడు, తోలేటి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.